# బహుళ భాషతో నైపుణ్యత




- **భారతదేశంలో బహుళ భాష విద్య, వ్యూహాలు, పాలసీల ఆవశ్యకత సదస్సులో వక్తలు**

**ప్రజాపక్షం/తార్నాక :** ఆంగ్ల, విదేశీ భాషల అధ్యయన కేంద్రం (ఇఫ్లూ) లో ''భారతదేశంలో బహుళ భాష విద్య, వ్యూహాలు, పాలసీల అవశ్యకత'' అను అంశంపై మూడు రోజుల సదస్సు జరిగింది. ఈ సదస్సు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇఫ్లూ ఉపకులపతి ప్రొ.ఇ సురేష్‌కుమార్, ఇండియా బ్రిటిష్ కౌన్సిల్ ఆఫ్ ఒబిఇ డైరెక్టర్ బార్‌బార్‌రా విక్రేమ్, యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జి ఇంతి మారియా స్లింప్లి హాజరై మాట్లాడారు. బహుళ భాషలతో అనేక ఉపయోగాలు ఉన్నాయని వివరించారు. బహుభాషలతో విదేశాలతో మెరుగైన వ్యాపార, వాణిజ్య సంబంధాలకు దోహదపడుతోందన్నారు. విద్యార్థులు బహుళ భాషలు నేర్చుకోవడం ద్వారా వారిలో నైపుణ్యాలు పెంపొందుతాయన్నారు. అంతేగాక విద్యావేత్తలకు చాలా ఉపయోగకరమని పాఠశాల విద్యా వ్యవస్థలో బహుళ భాష విధానంతో విద్యార్థులు వివిధ రకాల నైపుణ్యాలు మెరుగుపడుతాయన్నారు. విద్యార్థుల్లో ధారణ శక్తి, కౌశల్య నైపుణ్యాలు పెరుగుతాయని పరిశోధనల్లో రూఢీ జరిగిందన్నారు. కేంబ్రిడ్జి యూనివర్సిటీ పర్యవేక్షణలో ఇఫ్లూ, జెఎన్‌టియు, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్స్ బెంగళూరు బ్రిటీష్ కౌన్సిల్ సహకారంతో లాంగ్వేజ్ అండ్ లెర్నింగ్ ఫౌండేషన్ కొనసాగుతోందన్నారు. 2016–2020 లాంగిట్యూడ్ ప్రాజెక్ట్‌కు యూకే ఎకనామిక్స్ అండ్ సోషల్ రీసెర్చ్ కౌన్సిల్ అండ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంటర్‌నేషనల్ డెవలప్‌మెంట్ నిధులు సమకూర్చుతుందన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విద్యారంగ అధికారులు, పాట్నా సెంట్రల్ బోర్డు ఆఫ్ సెంకడరీ ఎడ్యుకేషన్ అధికారులు పాల్గొన్నారు.